ప్రజాశక్తి

శుక్రవారం 8 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పెరుగుతున్న నష్టం

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 3 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- ఆదుకుంటామని మంత్రులు, ప్రజాప్రతినిధుల భరోసా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మిచౌంగ్ తుపాను వల్ల పంటనష్టం రోజురోజుకూ పెరుగుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాలో దాదాపు 3 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేయగా దాదాపు మూడు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు అధికారుల ప్రాథమిక అంచనాలను నిర్ధారిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో గురువారం రాత్రివరకు అందిన సమాచారం ప్రకారం 1,02,500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు గుర్తించారు. 37,500 ఎకరాల్లో మినుము, శనగ తదితర పంటలు, 27 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగినట్టు తెలిసింది. పల్నాడు జిల్లాలో 10 వేల ఎకరాల్లో వరి, 10 వేల ఎకరాల్లో మినుము, 40 వేల ఎకరాల్లో మిర్చి, 20 వేల ఎకరాల్లో శనగ, 40 వేల ఎకరాల్లో పత్తి, మరో 10 వేల ఎకరాల్లో ఉద్యానపంటలకు నష్టం జరిగింది. చాలా ప్రాంతాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్, నిమ్మ, జామ, బత్తాయి తదితర పంటలకూ నష్టం జరిగింది. భారీ ▶ 2లో

దిగుబడి తగ్గుతుంది

తిప్పిరెడ్డి రంగారెడ్డి, రైతు, తుమ్మలచెరువు, పిడుగురాళ్ల మండలం.

ప్రతి సంవత్సరం మిర్చి సాగు చేస్తున్నాం. ఈ ఏడాది నాలుగెకరాల్లో వేసి తొలుత వర్షాభావం, ఇప్పుడు తుపానుతో అష్టకష్టాలు పడతున్నాం. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి పెట్టగా పంట చేతికొచ్చే సమయంలో ఇలా తుపాను వల్ల నష్టపోయామన్నారు. వర్షాలకు తడిసి వేరు కుళ్లిపోవడం, తలమాడు తెగులు వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. కాయలు రంగు మారుతున్నాయి.

వాగువల్ల నష్టపోయాం

తుమ్మపూడి కోటిరెడ్డి, వంగా పోలరెడ్డి కౌలురైతులు, తాడికొండ.

తాడికొండలో మినుము జొన్న రెండెకరాల సొంత పొలం, మరో రెండెకరాల కౌలుకు తీసుకుని సాగు చేశారు. తుపాను వల్ల నష్టం వాటిల్లింది. కొండవీటి వాగు వల్ల మా పొలాలన్నీ మునిగిపోయాయి. ఆ పంటలు మళ్లీ వేసుకోవాల్సిందే. కొండవీటి వాగుని పటిష్ట పరచాలంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. తాడికొండ, కంతేరు మార్గంలో భారీ నష్టం జరిగిందని, 100 ఎకరాలు మినుము, 25 ఎకరాల పత్తి, 25 ఎకరాలు జొన్న పంటలకు నష్టం వాటిల్లింది.

1.67 లక్షల ఎకరాల్లో తుపాను ప్రభావం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షలో గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టామని, పంట నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డికి గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో కెఎస్ జవహర్ రెడ్డి తుపాను వల్ల కలిగిన నష్టం, తదుపరి చేపట్టిన సహాయ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో జిల్లాలో 229 ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే బుధవారం నాటికి పూర్తిగా పునరుద్ధరించినట్లు చెప్పారు. వర్షాల వలన ఇళ్లలో నీరు చేరిన 58 కుటుం బాలను పునరావస కేంద్రాలకు తరలించామని, 19 ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 1,02500 ఎకరాల్లో వరి పంట, 37,500 ఎకరాల్లో మినుము, శనగా తదితర పంటలు, 27 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు భారీ వర్షాలకు వాలిపోయాయన్నారు. డ్రెయిన్ల ద్వారా పోలాల్లో చేరిన నీటిని వెలుపలకు పంపించా మని, నీరు వేగవంతంగా డ్రెయిన్లలోకి పంపి పంట నష్టాన్ని తగ్గించేందుకు 30 ప్రాంతాల్లో డ్రెయిన్లలోని అడ్డంకులను 16 మిషన్ల ద్వారా తొలగించామని వివరించారు. ప్రత్యామ్నాయ పంటగా బెంగాల్ గ్రామ్‌ను నాటుకోవ టానికి సబ్సిడీపై విత్తనాలు అందించటానికి 10 వేల మెట్రిక్ టన్నులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు ఆర్అండ్‌బి ఎస్ఇ శ్రీనివాసమూర్తి, సీపీఓ శేషశ్రీ, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాడికొండలో తుపాను ప్రభావిత పొలాలను పరిశీలిస్తున్న రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఇతర నాయకులు

5లో

తుపాను బాధితు రైతులందరికీ పరిహారం ఇవ్వాలి

ముస్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

ముస్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ముస్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం అవసరమైతే ప్రత్యక్ష అందోళనలు చేపడతామని యుటిఎఫ్ నాయకులు హెచ్చరించారు. దీనిపై నరసరావుపేట ముస్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం చేపట్టిన నిరసనకు యుటిఎఫ్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.కోటేశ్వరరావు కె.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి మాట్లాడుతూ సర్వీస్ రూల్స్, బదిలీలు, పిఎఫ్ ఖాతాలు త్వరగా కల్పించాలని మున్సిపాలిటీ పరిధిలో డివైఇఒ పోస్టులు, అర్బన్ ఎంఇఒ పోస్టులు కేటాయించడం, ముస్సిపల్ ఉపాధ్యాయులకు ఏళ్ల తరబడి లేని ప్రమోషన్లను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు కొత్త డిడిఒల ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో అన్ని పోస్టులు అప్ గ్రేడేషన్ చేయాలని, ముస్సిపల్ పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించాలని కోరారు. అనంతరం ముస్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహనరావు, జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ మెంబర్ జి.ఆంజనేయులు, నాయకులు అకిబ్ పాషా, రాము, ఓ.సాంబయ్య, సత్యానందరావు, మురళీకృష్ణ, పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు, బి.నిర్మల భాయ్, జె.రత్నకుమారి పాల్గొన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీధర్

నష్ట అంచనాలను త్వరగా నివేదించండి

దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన ఉద్యాన శాఖ కమిషనర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : తుపాను నేపథ్యంలో దెబ్బతిన్న ఉద్యాన పంటలను రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్ గురువారం పరిశీలించారు. ▶ 2లో

పొలాల పరిశీలనకు నేడు చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి : తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. ఉండవల్లి నుంచి తొలుత తెనాలి మండలం నందివెలుగు చేరుకుంటారు. అనంతరం పెదరావూరు, కూచిపూడి, పెదపూడి మీదుగా అమృతలూరు వెళ్తారు. రాత్రికి బాపట్లలో బస చేస్తారు. శనివారం పర్చూరు మీదుగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో పర్యటిస్తారని టిడిపి వర్గాలు తెలిపాయి.

ఉన్నతి పథకంలో మహిళలకు ఆటోలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

గుంటూరులో లబ్ధిదారులకు ఆటోలు అందచేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

మహిళా శక్తి ఆటో పథకం క్రింద మొదటి విడతగా గుంటూరు జిల్లాలో 8 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.24, 89,158ల విలువగల ఆటోలను, పల్నాడు జిల్లాలో ఐదుగురు మహిళలకు ఆటోలను గురువారం అందించారు. కలెక్టరేట్ ప్రాంగణాల్లో జరిగిన కార్యక్రమాల్లో లబ్ధిదార్లకు ఆటో తాళాలను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందించారు. ఈ సందర్భ:గా వారు మాట్లాడుతూ ఉన్నతి – మహిళ శక్తి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆటోలను ▶ 2లో

నరసరావుపేటలో లబ్ధిదారులకు వాహనాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

కుల గణన పై పార్లమెంట్‌లో మాట్లాడని ప్రతిపక్షాలు : కేసన శంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

పార్లమెంట్ లోపల కుల గణనపై ప్రతిపక్ష పార్టీల మాట్లాడడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు విమర్శించారు. మంగళగిరి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరగాలంటే ఓబీసీ కుల గణన తప్పనిసరిగా చేయాలన్నారు. కుల గణన చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించినా ప్రధాని నరేంద్ర మోడీ కులగణనపై మాట్లాడడం లేదని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కె.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా కుల గణన చేపట్టాలని, లేకుంటే 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.నాగమల్లేశ్వర మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బిసి ఓట్లు దండుకొని రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి.మహేష్, నియోజవర్గ అధ్యక్షులు యు.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాసవి క్లాత్ మార్కెట్లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

వాసవి క్లాత్ మార్కెట్‌లో విద్యుత్ అంతరాయం సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు ఏపిసిపిడిసియల్ యస్.ఈని కోరారు. గురువారం మార్కెట్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు వారితో కలిసి ఎలక్ట్రికల్ యస్.ఈతో మార్కెట్‌లో విద్యుత్ అంతరాయం సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కాకాని రోడ్డులోని వాసవి క్లాత్ మార్కెట్‌కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దుస్తుల కొనుగోలుకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని, మార్కెట్‌లో షాపుల సంఖ్య పెరిగిందన్నారు. అందుకు అనుగుణంగా మార్కెట్ విద్యుత్ అవసరాలు తీరేలా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని యస్.ఈ మురళి కష్ణయాదవ్‌ను కోరారు. స్పందించిన యస్.ఈ మాట్లాడుతూ, త్వరలో విద్యుత్ శాఖ అధికారులు మార్కెట్‌ను పరిశీలించి డిమాండ్‌ను అంచనా వేస్తారని, డిమాండ్‌కు తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డగిరి సాంబశివరావు, కార్యదర్శి మురారిశెట్టి సుబ్బారావు, సభ్యులు తూనుగుంట్ల గౌరీశంకర్ పాల్గొన్నారు.

తెలంగాణలో ఓటు వేస్తే తొలగించండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో ఇటీవల ఓట్లు వేసిన వారి ఓట్లు జిల్లాలో కూడా ఉన్నందున వారి ఓట్లను పరిశీలించి తొలిగించాలని వైసిపి నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలెక్టర్‌కుపలు అంశాలపై విన్నవించారు. నాయకులు ఎ.జోసెఫ్, ఎ.శ్రీనివాస్, షేక్ మస్తాన్‌వలి, ఎం.రాధాకృష్ణమూర్తి, వీరమనీంద్ర పాల్గొన్నారు.

పెరుగుతున్న నష్టం

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు, అధిక గాలులకు దెబ్బతిన్న పంటలకు ఏర్పడిన నష్టం ప్రాథమిక అంచనాలను దాటి మరింత పెరుగుతోంది. పలు గ్రామాల్లో ఇప్పటికి పంటలు నీటిలో తేలియాడుతున్నాయి. రైతులే శ్రమించి నీటిని బయటకు పంపి పంటలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. రెండ్రోజులుగా రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలాల్లోనే ఉండి నీటిని బయటకు పంపి ఉన్న పంటలను నిలదొక్కుకునేలా ప్రయత్నిస్తున్నారు.

బుధవారం ఉదయం నుంచి వర్షం తగ్గినా వ్యవసాయశాఖ సిబ్బంది ఇంకా పూర్తిగా రైతులకు సహాయపడటం లేదన్న విమర్శలు వచ్చాయి. వరి కోతలు కోసి వర్షానికి తడిచిన పొలంలోని పనలకు గింజ మొలకెత్తకుండా వుండటానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై చల్లుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ మేరకు రైతులు నీటిని బయటకుపంపి ఉప్పు ద్రావణం చల్లుతున్నారు. పొలాల్లో నీరు బయటకు పోవడానికి వీలు లేని పరిస్థితుల్లో వరి పనలను పనలను గట్ల పైకి తెచ్చి వాటిని విడతీసి ఉప్పు ద్రావణం చల్లి కుప్ప వేస్తున్నారు. వరద నీరు భారీగా రావడంతో కాల్వలు, డ్రెయినులు, దెబ్బతిన్నాయి. వీటి మరమ్మతులపై కొంత కాలంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. తాజాగా కాల్వలు, గట్లు, డ్రెయిన్లు మరింత దెబ్బతిన్నాయి. పొలాల నుండి వర్షపు నీటిని బయటకు పంపేందుకు రైతులు పారలతో గట్లకు గండ్లుపెట్టి సమీపంలోని కాల్వల్లోకి పంపుతున్నారు.

వరి పైరు కోతకు సిద్ధంగా ఉన్న ప్రాంతాల్లో నీరు నిలిచిన పరిస్థితుల్లో పంట మధ్య భాగములో చిన్న చిన్న కాల్వలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నీటిని బయటకు పంపి పంటలను కాపాడుకునేందుకు పొలంలో మడుల నుండి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. నేలవాలిన వరి దబ్బులను లేపి వాటిని నిలబెట్టి కట్టలు కట్టే ప్రక్రియలో రైతులు తలమునకలై ఉన్నారు. గురువారం పూర్తిగా ఎండ రావడం, ఉష్ణోగ్రత పెరగడం ద్వారా మెరక ప్రాంతం నుండి పల్లపు ప్రాంతానికి నీటిని బయటకు వంపుతున్నారు. ఎండకు మెరక నేలల్లో తేమ పొడిబారి చీమ నెర్రెలు ఏర్పడటంతో నీటి నిల్వలను బయటకుపంపి పంటను కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో ఇప్పటికీ నీరునిల్వ ఉంది. మరో రెండురోజులు ఎండకాస్తే నీరు కొంత బయటకుపోయి కొంత ఇంకిపోతుందని అధికారులు చెబుతున్నారు. రంగుమారిన, తడిచిన ధాన్యం విక్రయానికి రైతులు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

కొండవీటి వాగుతో వెంటాడుతున్న ముంపు

అమరావతి ప్రాంతంలో పెదమద్దూరు వాగుతో ఈ ప్రాంతంలో పలు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయి. గురువారం తాడికొండ మండలంలో కొండవీటి వాగు ఉధృతికి తాడికొండ, లాం, కంతేరు, మంగళగిరి మండలం నిడమర్రు, నీరుకొండ తదితర ప్రాంతాల్లో వివిధ రకాల పంటలు నీట మునిగాయి. వరి, పత్తి, మిర్చి, శనగ, మినుము తదితర పంటలకు నష్టం వాటిల్లింది. నాలుగేళ్లుగా కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం సరిగా నిర్వహించకపోవడం వల్ల ఈ ఏడాది ముంపు సమస్య పునరావృతమైనట్లు రైతులు చెబుతున్నారు.

రైతులకు భరోసా దక్కేనా?

నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తగిన పరిహారం ఇప్పిస్తామని ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, భరోసా ఇస్తున్నారు. అయితే 35 శాతం దెబ్బతిన్న పంటలనే అంచనా వేస్తామని అధికారులు చెబుతున్నారు. వరి, పత్తి, మిరప, సెనగ, మినుము, పెసర, పొగాకు, జొన్న, మొక్కజొన్న కూరగాయలు, అరటి, మామిడి పంటలకు, మూగ జీవాలకు నష్టంపై అంచనాలు రూపొందించాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. ఇందుకోసం వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులుతో కమిటీ ఏర్పాటు చేశారు.

పైరంతా నేలవాలింది

టి.అంజిరెడ్డి, బ్రాహ్మణపల్లి, రైతు, పిడుగురాళ్ల మండలం.

నాలుగెకరాలు వరి సాగు చేయగా అ పైరంతా నేలవాలింది. పొలంలో నీరింకా తొలగిపోలేదు. నీరుఇలాగే ఉంటే వరి మొలకెత్తి ఎందుకుపనికి రాకుండా పోతుంది. ఎకరాకు సుమారు రూ.60 వేలకు పైగా పెట్టుబడి పెట్టాను.

తెనాలి మండలంలో

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంటనష్టం : టిడిపి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మిచౌంగ్ తుపాను కారణంగా మండలంలోని గుడివాడ, హాఫ్‌పేట ప్రాంతాల్లో నీటమునిగిన వరిపంటను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడిన ఆయన.. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ పరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వ అలసత్వం కారణంగానే రైతు నష్టపోయాడని అన్నారు. డ్రెయిన్లు, కాల్వల్లో పూడికలు తీయించక, తూటికాడ తొలగించక నీటి పారుదల లేదని, ఇదే పొలాల్లో నీరు నిలవడానికి కారణమని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు సలహాలతో మిగిలిన పంటను సంరక్షించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ యడ్లపాటి రాకేష్, కె.చంద్రమోహన్, జి.చందు, అనిత, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

తుపాను బాధిత రైతులకు రాజకీయ వివక్ష లేకుండా నష్టపరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్ కోరారు. మండలంలోని చేబ్రోలు, శేకూరు, శలపాడు, సుద్ధపల్లి, వెజెండ్ల, నారాకోడూరు గ్రామాలలో దెబ్బతిన్న పొలాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎం.వెంకట రామరాజు, లక్ష్మీనారాయణ, జె.వెంకటరామయ్య, మాజీ ఎంపిపీ ఖాదర్‌బాషా, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకా రూరల్

మండలంలోని నంబూరులో దెబ్బతిన్న పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పరిశీలించారు. ఆపద ముంచుకొస్తుందని తెలిసినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడ వల్లే రైతులు ఇంతగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముఖ్యంగా డ్రెయినేజీ, ఇరిగేషన్, కాలులు బాగా చేయాలని కోరారు.

చేబ్రోలు మండలంలో పరిశీలిస్తున్న నరేంద్రకుమార్

అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్.ఉషారాణి నేతత్వంలోని బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 11 వేల ఎకరాల పైచిలుకు వరి, 175 ఎకరాల్లో మినుము దెబ్బతిందన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు పంట నష్టం అంచనాలు వేస్తామన్నారు. ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖల సమన్వయంతో పొలాలలో నీటిని బయటకు పెట్టించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. లాం ఫారం ప్రిన్సిపల్ సైంటిస్ట్ రత్నం మాట్లాడుతూ పొలాలలో నీటిని బయటకు మళ్లించిన తర్వాత వరిపై ఉప్పునీటి ద్రావణాన్ని చల్లాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

నష్ట అంచనాలను త్వరగా నివేదించండి

(మొదటి పేజీ తరువాయి)

నరసరావుపేట మండలంలోని పమిడిమర్రు, కొండకావూరు గ్రామాల్లో నేల వాలిన అరటి తోటలను, మిర్చి పంటలను పరిశీలించి అధికారులతో మాట్లాడి నష్టంపై అంచనా వేశారు. రైతులకు అధికారులు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. కొండకావూరులో 24 ఎకరాల అరటి తోట నేల వాలడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మిరప తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పంట నష్టం అంచనా వేసి నివేదికివ్వాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట జిల్లా ఉద్యాన శాఖాధికారి బి జాన్ బెన్నీ, నరసరావుపేట ఉద్యాన శాఖాధికారి డి.నవీన్ కుమార్, ఉద్యాన సహాయకులు ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

ఉన్నతి పథకంలో మహిళలకు ఆటోలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారు కోరుకున్న ఆటో మోడల్ ఖరీదులో పది శాతం వాటా చెల్లించాల్సి వుంటుందన్నారు. మిగిలిన 90 శాతం బ్యాంకుల ద్వారా రుణంగా వస్తుందన్నారు. రుణాలపై ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని, లబ్ధిదారు రుణాన్ని 48 నెలవారీ వాయిదాల్లో వడ్డీ లేకుండా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక తరగతులకు చెందిన స్వయం సహాయక సభ్యులు 18-45 ఏళ్లవారు అర్హులని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా డ్వామా, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకట శివరామిరెడ్డి, హరిహరనాథ్, పల్నాడు డిఆర్ఒ వినాయకం, డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్ లబ్ధిదారులు పింకీ, తిరుపతమ్మ, ప్రశాంతి, సుస్మిత, లక్ష్మీ తిరుపతమ్మ పాల్గొన్నారు.

చేబ్రోలులో పల్లెకుపోదాం

ప్రజాశక్తి - చేబ్రోలు

పల్లెకు పోదాం కార్యక్రమాన్ని చేబ్రోలు సచివాలయం - 4లో గురువారం నిర్వహించారు. ఎం సందర్భంగా ఎంపిడిఒ బి.బాబురావు మాట్లాడుతూ సచివాలయం 4 పరిధిలో ఈ నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా 5,504 మందికి రూ.16.39 కోట్లు అందించినట్లు చెప్పారు. పరోక్షంగా 1,711 మందికి రూ.5.16 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు నిర్మించామన్నారు. సర్పంచ్ పి.వినితరాణి మాట్లాడుతూ ఎవరి సిఫార్సులూ అవసరం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో పాలవ్యాపారి మృతి

- భార్యకు, వదినకు తీవ్ర గాయాలు
- ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన కారు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి ద్విచక్ర వాహనంపైకి దూసుకు పోయిన ఘటనలో పాల వ్యాపారి మృతి చెందగా, ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నకరికల్లు మండలం చల్లగుండ్లకు చెందిన పాల వ్యాపారి బడిగంచుల ఆంజనేయులు గురువారం మధ్యాహ్నం ఒక శుభకార్యంలో పాల్గొనేందుకని తన భార్య పద్మావతి, వదిన శ్రీలక్ష్మితో కలిసి నరసరావుపేట వచ్చారు. అనంతరం తిరిగి ద్విచక్ర వాహనంపై భార్య,వదిన లతో కలిసి చల్లగుండ్ల వెళుతుండగా రావిపాడు సమీపంలోకి చేరుకునేప్పటికీ మాచర్ల నుండి గుంటూరు వైపు వెళుతున్న కారు ద్విచక్ర వాహనంపైకి దూసుకుపోయింది. ఈ ఘటనలో కారు పల్టీలు కొట్టి రోడ్డు పక్కనే పొలాల్లో తిరగబడింది. తీవ్ర గాయాలపాలైన ఆంజనేయులు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పద్మావతి, శ్రీలక్ష్మి లను 108 వాహనం ద్వారా ఏరియా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుచి మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మృతునికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గాయపడ్డ మహిళల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఆంజనేయులు మృతదేహాన్ని నరసరావుపేట ఏరియా హాస్పిటల్ శవాగారానికి తరలించారు. మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

మట్కా ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పొన్నూరు స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ సిఐ సుకన్య హెచ్చ రించారు గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం శంకరమఠం ఏరియాలో మట్కా ఆడుతున్న బాజీ,బాషా, ఖాజా ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ.5,650 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. నిందితులను అర్బన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. యస్ ఐ గీతిక, సిబ్బంది. పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 27,945
మిర్చి ఎగుమతి	: 26,950
మిర్చి నిల్వ	: 14,802

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,000
నెం.5	11,000 - 22,000
273	13,000 - 18,000
341	11,000 - 23,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 23,500
బడిగి	10,000 - 24,000
దేవనూరు డీలక్స్	12,000 - 22,000
తాలుకాయలు	5,000 - 13,000
ఎసి	
334	10,500 - 21,300
నెం.5	12,000 - 21,000
273	17,500 - 17,500
341	10,000 - 18,500
తేజ	9,500 - 24,000
బడిగి	10,000 - 21,000
దేవనూరు డీలక్స్	15,500 - 16,000
తాలుకాయలు	5,500 -12,000



సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

సిఎం సహాయ నిధి కింద వినుకొండ నియోజకవర్గ పరిధిలోని ఇరవై మంది బాధితులకు వచ్చిన 21 లక్షల 78 వేల రూపాయలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అందజేశారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించు కునే ఆర్థిక స్థోమత లేని పేదలను సిఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామన్నారు. ఆరోగ్య శ్రీ అనుమతులు ఉన్న వైద్యశాలలోనే చికిత్స చేయించుకోవాలని అన్నారు. చాలా రకాల వ్యాధులను ఆరోగ్య శ్రీ పథకంలో చేర్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అన్ని వైద్య సౌక ర్యాలు, ఆయా విభాగాల్లో నిపుణులు ఉన్నటువంటి ఆసుపత్రులకు మాత్రమే ఆరోగ్యశ్రీ అనుమతులు ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ప్రజలు గమనించి ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న ఆసుపత్రిలో చికిత్సను పొం దాల్సిందిగా కోరారు. ఆరోగ్యశ్రీ ఉండి కూడా ఆసు పత్రి యాజమాన్యం వారు నగదును డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసం నిందితులను అరెస్టు చేయండి

ప్రజాశక్తి-అచ్చంపేట

బాపట్ల మండలం భర్తిపూడిలోని నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కూల్చివేత దుర్మార్గ సంఘ విద్రోహ చర్య అని అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం అన్నారు. గురువారం అచ్చంపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని కూల్చివేసిన దుర్మార్గులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు యూనిట్ ఇన్చార్జి పసుపులేటి పాపిరెడ్డి వెన్నెగండ్ల కోటయ్య తిరువాయుపాటి ఆంజనేయులు కందులు తిరుపతయ్య మేకల వెంకట్రావు రాయుడు సాంబ శివుడు యేసు పోగు నాగయ్య కోట చంటి చిలకా లక్ష్మయ్య నల్లమోతు హరిబాబు బోదెల సామి రెడ్డి పటాన్ గాలిషా సందె పోగు కిరణ్ మేకల స్వామియేలు సందెపోగు వెంకట్రావు చిలకా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 36/2020

చిరతనగండ్ల రవికృష్ణ ...అప్పీలెంటు
ఎదిరి
పుట్టి సరోజిని వగైరాలు ...రెస్పాండెంట్స్

టు,
1వ రెస్పాండెంటు:- పుట్టి సరోజిని, భర్త కొండలరావు, నివాసం: తాడేపల్లి గ్రామం అండ్ మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాలో 1వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈవార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది.18-12-2023వ తేదికి వాయిదా వేసి యున్నారు. కావున ఈ రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా:18-12-2023

వింత రవి సంజీవరెడ్డి,
అప్పీలెంటు తరుపు న్యాయవాది,
గుంటూరు.

GENERAL NOTICE
In the Court of the Prl. Senior Civil Judge: Guntur
SOP No: 79 / 2023

Between :
1)RAPOLU RAVI KIRAN, Rep. by his GPA holder/ father named Rapolu Bhavana Rushi, 2)RAPOLU AGASTYA, 3)RAPOLU AMEYA(The 2nd & 3rd petitioners are being minor Rep. by his father & nature guardian i.e. 1st petitioner) ...Petitioners
and
1)Divisional Manager, Divisional Manager Office, LIC of India, Nellore, Jeevan Prakash, Dargamitta, Nellore, Sri Potti Sriramulu Nellore Dt.,2)The Branch Manager, LIC of India, Addanki, O/o. at # 10/18, Main Road, Addanki, Prakasam Dt., 3)Ande Jagan Mohana Rao, S/o.Chilakaiah, Door No.121-13-1785, Flat.No. 208, Mount View Apartment -1, Turakapalem Cross Roads, Pedapalakaluru(Vil), Guntur Rural Mandal & Guntur District. ...Respondents

పైనెంబరు యస్.ఓ.పి.లోని పిటీషనర్లు 1వ వారికి భార్య, 2, 3 వారలకు తల్లి గారైన లేటు అందె మహేశ్వరి గారు జీవించియున్న కాలంలో 1&2 రెస్పాండెంట్స్ వద్ద ది.28-10-2007న జీవన్ ఆనంద్ పాలసీ నెం.843717632గా నమోదు చేసుకొని యున్నారు. కావున సదరు రెస్పాండెంట్స్ కంపెనీల వద్ద నుండి పాలసీ మొత్తం తీసుకొనుటకు పిటీషనర్‌లను వారసులుగా గుర్తించమని కోరుచూ పై కోర్టువారి నందు వారసత్వ సర్టిఫికేట్ కొరకు పిటీషన్ దాఖలు చేసుకొనగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.22-12-2023**నకు వాయిదా వేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10-30 ని॥**లకు అభ్యంతరములు ఉన్నవారు పై కోర్టువారి ఎదుట హాజరై వారికిగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పిటీషనర్ల తరపు అడ్వకేట్, 7వ లైను, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. సెల్: 9703369579

COURT SUMMONS
IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE:: GUNTUR
OS No:53/2016

Between:
Valiveti Usha Rani ...Plaintiff
And
Smt.Goli Nalini Padmakumari & Others …Defendants

To.
D-1: Smt.Goli Nalini Padmakumari, W/o.Sitha Ramanjaneyulu, R/o.Cloth Bazaar, Kothapet, Guntur.
D-13: Sri Ram Sai Durga Sameera, D/o.Late Rama Koteswara Rao, R/o. 2 nd lane, Nehru Nagar, Guntur.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదిపై డిక్లరేషన్ దావాని దాఖలు చేయగా 1వ మరియు 13వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 21-12-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-12-2023

పడాల విజయ్ కిరణ్,
వి.శ్రీనివాస రెడ్డి,
వాది తరపు న్యాయవాదులు,
6/12 బ్రాడీపేట, గుంటూరు.

COURT SUMMONS
IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE:: GUNTUR
OS No:170/2022

Between:
Baluguri Srinivasa Rao ...Plaintiff
And
Boina Thorana and another …Defendants
To.
D-2:Boina Krishna Chaitanya, S/o.Adinarayana, R/o . Door No:4-34-26/1, Itha Nagar, Tenali Town and Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలో 2వప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 03-01-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-01-2024

ఆరణి శ్రీనివాస రావు,
వాది తరపు న్యాయవాది,
4/2 అరండల్ పేట, గుంటూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 534/2023
O.S.No. 78/2018

కూనంనేని కోటేశ్వర రావు
మరియు వగైరాలు - పిటిషనర్ / 1వ ప్రతివాది
Vs
మేకల శ్రీనివాస రెడ్డి - రెస్పాండెంట్ / వాది

టు,
మేకల శ్రీనివాస రెడ్డి, తండ్రి **వెంకటేశ్వర రెడ్డి,** R/o H.No.19-7-97, సంగడిగుంట, రెడ్లబజార్, గుంటూరు టౌన్ అండ్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
అయ్యా,

పై నెంబర్ పిటిషన్‌లో పరిహారం కోరి నీ మీద పిటిషర్, పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు నోటీసు పంపించిననూ జారీ కానందువలన ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషను **తేది:12-12-2023** నకు వాయిదా వేసియున్నారు. కావున పై తేది యందు **ఉదయం గం॥10-30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకోవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ నందు మీకు హాజరు కానియెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా : **12-12-2023**

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ **కొల్లూరు వెంకట నరసింహా రావు**
శ్రీ **దేగా సురేష్**
శ్రీ **చిమ్మట సింహాద్రి**
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, కందుకూరు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 535/2023
O.S.No. 78/2018

కూనంనేని కోటేశ్వర రావు
మరియు వగైరాలు - పిటిషనర్ / 1వ ప్రతివాది
Vs
మేకల శ్రీనివాస రెడ్డి - రెస్పాండెంట్ / వాది

టు,
మేకల శ్రీనివాస రెడ్డి, తండ్రి **వెంకటేశ్వర రెడ్డి,** R/o H.No.19-7-97, సంగడిగుంట, రెడ్లబజార్, గుంటూరు టౌన్ అండ్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
అయ్యా,

పై నెంబర్ పిటిషన్‌లో పరిహారం కోరి నీ మీద పిటిషర్, పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు నోటీసు పంపించిననూ జారీ కానందువలన ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషను **తేది:12-12-2023** నకు వాయిదా వేసియున్నారు. కావున పై తేది యందు **ఉదయం గం॥10-30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకోవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ నందు మీకు హాజరు కానియెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా : **12-12-2023**

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ **కొల్లూరు వెంకట నరసింహా రావు**
శ్రీ **దేగా సురేష్**
శ్రీ **చిమ్మట సింహాద్రి**
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, కందుకూరు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ESWAR COLLEGE OF ENGINEERING
PGECET CODE **ESWR**
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUK Kakinada, AP
KESANUPALLI VILLAGE, NARASARAOPET - 522 549 Palnadu Dist, AP
Website: www.eswarcollegeofengg.org, Email: eswarcollegeofengg@gmail.com
Contact: 9963634414, 9885578652

MBA-2023 SPOT/Category-B ADMISSIONS

Applications are invited from the eligible candidates for MBA spot/ Category-B admissions. Application form can be downloaded from the college website www.eswarcollegeofengg.org.

The last date for submission of filled in application form along with copies of relevant certificates@ the office on or before 13-12-2023. Admissions will be given as per the guidelines issued by the AP Government.

Sd/- PRINCIPAL

మహారాజ శ్రీ 13వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి విజయవాడ వారి కోర్టులో..
ఐ.ఎ.నం :74/2023
ఓ.ఎస్ : 148/2009

మధ్యలో
పఠాన్ అల్లా ఉద్దీన్‌ఖాన్ మరి ఇద్దరు .... పిటిషనర్లు / వాదులు
ఎదిరి
పఠాన్ మస్తాన్‌ఖాన్ మరి ఇతరులు ..రెస్పాండెంట్లు

టు..
(R.47) గుండాల వీరాంజనేయులు, S/o సుబ్బారావు, D.No : 1-149, మంగళగిరి పట్టణం & మండలం, గుంటూరు జిల్లా, ఎపి

పై నెంబరు వ్యాజ్యములో మిమ్మ ప్రతివాదిగా చేర్చుటకు గాను వేసిన పై పిటిషన్ నందు శ్రీకోర్టువారు పంపిన నోటీసులు తీసుకొనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది: 08-12-2023నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా తేదీ : 08-12-2023న ఉదయం 10:30 గం.ని.లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై సంజాయిషి తెలుపు కొనవలెను. లేనిచో శ్రీకోర్టువారు మీపరోక్షమున తీర్మానించెదరు.

// ఆదేశానుసారముగా //

ఇట్లు
బూదరాజు శశికిరణ్
న్యాయవాది,
కొత్తపేట - చీరాల 523157,
బాపట్ల జిల్లా, ఎపి
సెల్ : 9247466776

క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

ఆడుదాం ఆంధ్రా కిట్లు అందజేత

ప్రజాశక్తి-అచ్చంపేట

యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభ ఉన్న క్రీడాకారులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. గురువారం అచ్చం పేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పోటీలను నిర్వహించేందుకు అవసరమైన క్రీడా సామాగ్రిని మండల పరిధిలోని సచి వాలయాలకు ఎమ్మెల్యే అందజేశారు. క్రికెట్,వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు సంబంధించిన కిట్లు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు యువ తలో క్రీడా నైపుణ్యాన్ని పెంచడం, ప్రతిభ ఉన్న క్రీడాకారునికి ప్రతి సచివాలయ పరిధిలో డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 4 వరకు 'ఆడుదాం ఆంధ్రా'లో భాగంగా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉత్సాహవంతులైన యువకులు తమ పేర్లను సమీపంలోని సచివాలయాల్లో నమోదు చేసుకోవాలన్నారు. 15 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో విజేతలకు బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలను ఆయా క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడంతో పాటు వారికి అవ సరమైన శిక్షణ కూడా అందేలా ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రతిభ ఉండి ప్రోత్సాం అందక వెనకబడిపోయిన వారి కోసమే ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం ఎంపీపీ రజనీ బాయ్, కృష్ణ నాయక్, వైస్ ఎంపిపి జి.నరసింహారెడ్డి, సర్పంచ్ కె.వీరబాబు, సొసైటీ అధ్యక్షులు ఆర్.రంగయ్య, చిన్నపరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చిలక చంద్రయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిఐగా శోభన్‌బాబు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన శోభన్ బాబు

ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా నరస రావుపేట ట్రాఫిక్ సిఐగా బాధ్య తలు స్వీకరించిన యు. శోభన్ బాబు గురువారం పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. శోభన్ బాబు గతంలో పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి పట్టణ సిఐ కూడా విధులు నిర్వహించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నివారిం చాలని, ట్రాఫిక్ వ్యవస్థ ను మార్చడానికి పాటుపడాలని ఎస్పీ సూచించారని శోభన్ బాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విధిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్ట్ పెట్టుకుని ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. వాహనాలను ఎక్కడబడితే అక్కడ నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేం దుకు ఎల్లప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు.ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండేలా సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

కౌలు రైతులనూ ఆదుకుంటాం

ప్రజాశక్తి-అచ్చంపేట

మిచాంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర రావు అన్నారు గురువారం. అచ్చం పేట మండలంలోని ఓర్వకల్లు, రుద్రవరం, చిగురుపాడు, అచ్చంపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు తుపాను వల్ల నష్టపోయిన పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పంట నష్టం వివరాలను, తీసుకుంటున్న చర్య లను ఇప్పటికే కలెక్టర్, సిఎం దృష్టికి తీసు కెళ్లినట్లు చెప్పారు. వీలైనంత త్వరగా పంట నష్టం వివరాలు అందించాలని అధి కారులను ఆదేశించామన్నారు. ప్రతి ఎకరాకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది వర్షా భావ పరిస్థితులున్నా, ఖరీఫ్ సాగు ఆశా జనకంగా ఉందన్నారు. అలాంటి సమ యంలో మిచాంగ్ తుపాను వల్ల నష్టం జరిగిందన్నారు. రైతులతో పాటు కౌలు రైతులను కూడా ఆదుకునేదుకు చర్యలు తీసుకుంటామన్నారు. తడిచిన ధాన్యంతో పాటు ఇతర పంటలను కూడా మద్దతు ధరకే ప్రభు త్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. పత్తి, మిరపతోపాటు ఇతర పం టలకు జరిగిన నష్టం గురించి రైతులను అడిగి వివరాలు తెలుసు కున్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

తుపాను ప్రభావం పెద కూరపాడు నియోజకవర్గంపై ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు పెదకూరపాడు మండలంలో ఖమ్మంపాడు లో నీట మునిగిన పంటలను అధికారు లతో కలిసి పరిశీలించారు. పంట నష్టం అంచనాపై అధికారులకు పలు సూచనలు చేశారు. పంటలను పరిశీలించారు. రైతు లను పరామర్శించారు. నియోజకవర్గం లోని ప్రతి మండలంలో పంట నష్టం అంచనాలు సిద్ధంచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఎకరాకు నష్టపరి హారం అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. పత్తి, మిరపతో పాటు కంది, పెసర, మినప పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లినట్లు చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలుగా శనగ వేసే రైతులకు వెంటనే విత్తనాలు అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు.

ఐదు వేలకు పైగా ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి

ప్రజాశక్తి-రొంపిచర్ల

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో వడ్లమూడివారిపాలెం, కొనకంచివారిపాలెం, రొంపిచర్ల గ్రామాల్లో నరసరావుపేట ఆయన పర్యటించారు.

అచ్చంపేట మండలంలో దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి, మొక్క జొన్న, మంచిశనగ, వరి, మినుము, ప్రత్తి పంటలను వ్యవసాయ, ఉద్యానవ నశాఖల అధికారులతో కలిసి పరి శీలిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండ లంలో 5 వేలకు పైగా ఎకరాలలో పం టలు దెబ్బ తిన్నాయని అన్నారు. రైతులు సాగు చేస్తున్న మిర్చి, మొక్కజొన్న, మంచిశనగ, మినుము, బావులు, బోర్లు క్రింద సాగు చేస్తున్న వరి పంట కూడా పూర్తిగా దెబ్బ తిందని అన్నారు. దెబ్బతిన్న పంటల వివ రాలను అంచనా వేసి ప్రభు త్వానికి నివేదిక పంపాలని అధికారులను ఆద ేశించారు. తహశీల్దార్ జి. అంకారావు, వ్యవసాయశాఖ ఎడిఎ పి.మస్తా నమ్మ, ఎంపిపి గడ్డం వెంకట్రావు, సర్పంచులు పొనుగోటి వెంక ట్రావు, మాజీ సర్పంచ్ కోటిరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

చిరుమామిళ్లలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖాధికారి ఐ.మురళి

ప్రజాశక్తి -నాదెండ్ల

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి మురళి మండలంలోని చిరుమామిళ్ల గ్రామ పరిధిలో దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, నరసరావుపేట ఏ డి ఏ పీ మస్తానమ్మ నాదెండ్ల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ గురువారం పరిశీలించారు ఇందులో భాగంగా నాదెండ్ల గ్రామ పరిధిలో ముంపు గురైన పత్తి,పొగాకు, శెనగ పంటలను పరిశీలించి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతులకు పంటను కాపాడుకునేందుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రస్తుతం పంట నష్టం ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి తెలియ జేస్తామని తెలిపారు.

సత్తెనపల్లి మండలంలో శాస్త్రవేత్తల పర్యటన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం నందిగామ, కంటెపూడి కట్ట మూరులలో దెబ్బతిన్న పంటలను లాంఫాం శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. లాం ఫాం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ వై.పుష్పలు వర్షాలకు దెబ్బతిన్న మిరప, ప్రత్తి, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు మాట్లాడుతూ పొలంలోని నీరు బయటకు వెళ్ళ బెట్టి ఎకరాకు 25 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరు వులను కలిపి ఎండగా ఉన్నపుడు పొలంలో చిమ్ముకోవాలని సూచించారు. తేమలో ఎరువులు చిమ్మినట్లైతే మొక్క పోషకాలు సరిగా తీసుకోలేవని. వర్షాలు తగ్గిన తర్వాత అంతర కృషి చేసుకోవాలని సూచించారు. మిరప పంటలో ఆకు మచ్చ, కాయ కుళ్లు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఎకరాకు 600 గ్రాము లు, ,స్ట్రెప్టో సైక్లిన్ 20 గ్రాములు లేదా కార్బెం డిజమ్ 500 గ్రాములు కలిపి పిచికారి చేయాలని సూచిం చారు.

నందిగామ లో మిర్చి పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు లో లాంఫాం శాస్త్రవేత్తలు డాక్టర్ బి శ్రీకాంత్, డాక్టర్ వై.పుష్పరేణీలు ప్రత్తి,మిరప, అపరాల పం టలు వేసిన పొలాలను పరిశీలించారు. శనగ, మినుము, కంది వేసిన పొలాలలో ఇనపదాతు లోపాన్ని సవరించుటకు,సమర్ధవంతంగా కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రాములు, సిట్రిక్ యాసిడ్ 0.5 గ్రా, యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

10న మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వినుకొండ

నియోజవర్గంలోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, వినుకొండ పుర పాలక సంఘం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యో గులను గురువారం జేపీసీ అమరావతి, పల్నాడు జిల్లా చైర్మన్ పృథ్వీరాజు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ జేఏసీ అమరావతి తలపెట్టిన రాష్ట్ర ఔట్ సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రథమ బహిరంగ సభ డిసెంబర్ 10వ తేదీన విజయవాడలోని జింఖానా గ్రౌండ్‌లో జరగ నుందని చెప్పారు. తమ నియోజకవర్గ వర్గం నుండి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఉద్యోగాలకు భద్రత కల్పించాలని, ప్రతి ఉద్యోగికి హెచ్ఆర్ఎ అమలు జరపాలని, ప్రభుత్వ సం క్షేమ పథ కాలు తమకు కూడా వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అంద జేయాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఏపీ జేఏసీ, అమరావతి జేఏసీ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగబోయే ఈ మహాసభను ప్రతి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు హాజరు కావాల్సిందిగా కోరారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ఈ నెల 10వ తేదీన విజయ వాడలో జరిగే రాష్ట్ర స్థాయి ఔట్సో ర్సింగ్ ఉద్యోగుల మహాసభను ఔట్సో ర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు జయ ప్రదం చేయాలని పల్నాడు జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు సాతులూరి మరియ దాసు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేసే ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు పదో తారీకు జరగబోయే సభకు భారీ ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

తుపాను బాధిత రైతులందరికీ పరిహారం ఇవ్వాలి

దెబ్బతిన్న పొలాల్లో రైతు సంఘం పరిశీలన - దుగ్గిరాలలో సిపిఎం వినతి

మంగళగిరి వద్ద పడిపోయిన వరిపైరును పరిశీలిస్తున్న రైతు సంఘం, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

తుపాను వలన కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాల చెరువు సమీపంలో గల వరి పంటను సిపిఎం, రైతు సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ రైతులు వేల రూపాయలను పెట్టుబడులుగా పెట్టారని, వర్షాలు కురవడం వలన తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఒక్కొక్క ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, రైతు సంఘం నాయకులు ఎం.పకీరయ్య, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

తుపాను కారణంగా మండలంలో జొన్న, శనగా, మినుము, వరి రైతులు పూర్తిగా నష్టపోయారని, పంట నష్టపోయిన ప్రతి రైతుకూ నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ పైరు పచ్చగా కనబడుతున్నా నీళ్ల నిలబడి ఉరకెత్తుతోందని, పంట చేతికొచ్చే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేయాలని కోరారు. ముక్కుబడిగా రాసుకొని రెండు మూడు సంవత్సరాల అనంతరం రూ.20 వేలు చెల్లించడం వలన ఉపయోగం లేదన్నారు. రైతు నిలబడాలంటే నష్టం జరిగిన వెంటనే పరిహారం చెల్లించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎరువులు ఉచితంగా అందించాలని, క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశమై నష్టపరిహారం అంచనా వేయాలని డిమాండ్ చేశారు. కొండవీటి వాగు ముంపు సమస్య దీర్ఘకాలికంగా ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమస్యను పరిష్కరిస్తే పొలాలు ముంపుబారిన పడవని చెప్పారు. గత సంవత్సరం ముంపు గురైనప్పుడు తూటికాడ పిచ్చి మొక్కలు అడ్డు ఉండటం వలన బాగుచేయడం కుదరలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలనలో నాయకులు కె.పూర్ణచంద్రరావు, వై.లక్ష్మారెడ్డి, సిహెచ్.భాస్కరరావు, పిచ్చిరెడ్డి, రామారావు, మహేష్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

తుపానుతో పంట నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి జె.బాలరాజు కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని పంటలు పండిస్తే అవి చేతికందే సమయంలో తుపాను నీళ్ల పాలుచేసిందని ఆవేదన వెలిబుచ్చారు. రెండవ పంటకు జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. పొలాల్లో ఉన్న నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రములో ఎన్.యోగేశ్వరావు, వై.బ్రహ్మేశ్వరావు, కె.కోటయ్య, కె.దావీదు, ప్రభాకర్, సిహెచ్ పోతురాజు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న జొన్నా శివశంకరరావు తదితరులు

సిపిఎం అభిమాని విజయలక్ష్మి మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లికి చెందిన సిపిఎం అభిమాని తక్కెళ్లపాటి విజయలక్ష్మి గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె భర్త తకెళ్లపాటి బసివిరెడ్డితో పాటు ఆ కుటుంబం అంతా పార్టీకి షెల్టర్‌గా వారి ఇంటిని వినియోగించేవారు. ముఖ్యంతా ఎమర్జెన్సీ సమయంలో కార్యకర్తలకు వారి ఇల్లు రక్షణ నిలయంగా ఉండేది. విజయలక్ష్మి మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, ఇ.రామారావు, కె.ఈశ్వరరెడ్డి, డి.శ్రీనివాస కుమారి, వి.పూర్ణారెడ్డి, టి.బక్కిరెడ్డి, బోసురెడ్డి, సింహాద్రి శేఖర్, టికె పాపిరెడ్డి, డి.వెంకటరెడ్డి వెళ్లి విజయలక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏపీఎస్పీలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియంలో గురువారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. క్రిస్టమస్ స్టార్‌ను ఏర్పాటు చేశారు. బెటాలియన్ కమాండెంట్ కెఎస్ఎస్‌సి సుబ్బారెడ్డి, అడిషనల్ కమాండెంట్ ఎస్.సాయి ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్స్ జి.హనుమంతరావు, మల్లికార్జున రావు, దాసు, ప్రభాకర్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటిని సరిగా సరఫరా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నాలుగు రోజులుగా తాగునీరు సరఫరా అవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే తాగునీరును సరఫరా చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య కోరారు. ఈ మేరకు స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. పట్టణ ప్రజలు తాగునీరు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అధికారులను అడుగుతుంటే సరైన సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మోటార్లు పాడయ్యాయి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడైంది, పైప్ లైన్ పగిలింది.. అంటూ సాకులు చెబుతున్నారని అన్నారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తాగునీరుకు ఇబ్బంది లేకుండా చూసేవారని, కార్పొరేషన్ అయిన తర్వాత అధికారుల పనితీరులో మార్పు వచ్చిందని చెప్పారు. సమన్వయం చేసుకోవడంలో, సమస్య ఎక్కడుందో గుర్తించడంలో లోపాలున్నాయన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రతినిత్యం మంగళగిరిలో తిరుగుతూనే ఉంటారని, తాగునీటి సమస్య గురించి ఎందుకు తెలుసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే కలగజేసుకొని సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, కార్యదర్శివర్గ సభ్యులు వివి జవహర్లాల్ పాల్గొన్నారు.

సైనికుల సంక్షేమానికి విరాళాలు ఇవ్వండి : కలెక్టర్

విరాళం హుండీలో వేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి విరాళాన్ని హుండీలో వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయుధ దళాలు దేశం లోపల, వెలుపల ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని వీరోచితమైన సేవలు అందిస్తూ దేశరక్షణకు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. దేశ రక్షణలో అశువులు బాసిన వీరజవానులు, వారిపై ఆధారపడిన వారి సంక్షేమం కోసం, మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సంక్షేమానికి పతాక దినోత్సవానిక మన సహాయం అందించాలని కోరారు. జిల్లా ప్రజలు, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, విరివిగా విరాళాలు అందించాని కలెక్టర్ కోరారు. విరాళాలు డైరెక్టర్, సైనిక సంక్షేమ శాఖ, మొఘల్రాజపురం, విజయవాడ-520010 వారికి ఆన్ లైన్ ద్వారాగానీ, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, ఎం.జి.రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ (16857) కరెంటు ఎకౌంటు నం.33881128795, IFSC Code : SBIN0016857, MICR No 520002046 ద్వారా గానీ, లేదా డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, విజయవాడ పేరుతో చెక్కు ద్వారా స్థానిక హిందూ కాలేజి ఎదురుగా ఉన్న జిల్లా సైనిక సంక్షేమాధికారికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారిణి గుణశీల, డ్వామా పీడీ వెంకట శివరామిరెడ్డి పాల్గొన్నారు.

రూ.50 వేల నిత్యావసర సరుకులు వితరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పట్టాభిపురం ప్రాంతంలోని మాతృశ్రీ పిల్లల ఆశ్రమా నికి ఎన్ఆర్ఐ మంచికలపూడి శ్రీనివాస్ రూ.50 వేల నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాఘవ, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చేబ్రోలు

తుపాను కారణంగా పంట దెబ్బతిన్న రైతులందర్నీ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండలంలోని శేకూరు, వీరనాయకునిపాలెం, సుద్ధపల్లి, శలపాడు, వేజెండ్లలో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. రైతులకు అన్నివిధాలా సహాయ సహకరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత మేరకు పంట నష్ట తీవ్రతను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ, ఏవో బి.శ్రీనివాస్ నాయక్, వేజెండ్ల సొసైటీ ప్రెసిడెంట్ చందు సాంబశివరావు, సొసైటీ డైరెక్టర్, వైసిపి మండల ప్రెసిడెంట్ ఎస్.కె పెద్ద మస్తాన్‌వలి, డీసీఎంఎస్ డైరెక్టర్ కె.పాములు పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-తాడేపల్లి

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉండవల్లిలో వరి, అరటి, కొత్తిమీర, ఉల్లి తదితర దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఈ-క్రాప్‌తో సంబంధం లేకుండా పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట చేతికొచ్చే సమయంలో నీటిపాలవ్వడంతో తుపాను రైతులను నిట్టనిలువునా ముంచేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. కంద, పూలు, ఆకుకూర తోటలు వేసి నష్టపోయిన ప్రతిరైతుకూ ఎకరానికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి కె.శేషు, డి.కృష్ణ, జ్యోతిబసు, శ్రీనివాసరావు, ఆర్.కిరణ్, బసివిరెడ్డి, ఎల్.నరేష్, వినయ్, డి.చైతన్య పాల్గొన్నారు.

సిఎంకు స్వాగతం పలికిన ప్రభాకరరెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

సిఎంకు స్వాగతం పలుకుతున్న ప్రభాకరరెడ్డి

ఇంద్రకీలాద్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన సిఎం జగన్‌కు తాడేపల్లికి చెందిన కనకదుర్గమ్మ ఆలయ పాలక మండలి సలహా సభ్యుడు జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో పాటు పలువురు పాలకమండలి సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సిఎం జగన్ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పని చేస్తానని చెప్పారు.

రజకులకు సముచిత స్థానం : మంత్రి అంబటి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

రజకులు విశ్వాసపాత్రులని రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధికి వారు దూరంగా ఉన్నారని, వీరిలో రాజకీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలను మెరుగుపరచటమే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం సత్తెనపల్లిలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ రజక ఆత్మీయ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభకు రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు అధ్యక్షత వహించారు . అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో రజకులు సుమారు పదివేల మంది ఉన్నారని, వారందరిని గుర్తించి సముచిత స్థానాన్ని, గౌరవం ఇస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని దోబీ ఘాట్‌లో గంగమ్మ తల్లి గుడి నిర్మాణనికీ రూ.పది లక్షల విరాళ ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు . రజక ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రజక కార్పొరేషన్ చైర్మన్ సుగమంచి రం గన్న మాట్లాడుతూ రజకులు వారి వృత్తిలో అంకిత భావంతో పని చేస్తూ పేదరికన్ని అనుభవిస్తున్నారన్నారు. తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎంతో కాలంగా ఉద్యమం చేస్తున్నామని, టీడీపీ హయాంలో బాబు తమని ఎస్సీ జాబితాలోచేరుస్తామని హామీ ఇచ్చి విస్మరించారని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రిని రజకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, వైస్ చైర్మన్ నాగుల్ మీరాన్, కంటెపూడి సర్పంచ్, యమునా బెబ్బులి, తిరుపతయ్య , హరిబాబు, బసవయ్య , నరసయ్య , సైదారావు, రంగారావు , కొండలు తదితరులు ఉన్నారు.

రేపు అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి-అచ్చంపేట

అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 9వ తేదీన నియోజవర్గ పరిధిలోని అమరావతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెదకూరపాడు నియోజవర్గ అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడు నియోజకవర్గ అగ్రిగోల్డ్ కస్టమర్స్ హెల్పర్స్ ఏజెంట్ అధ్యక్షులు మునుగోడు శ్రీనివాసరావు తెలిపారు మండల కేంద్రమైన అచ్చంపేటలో గురువారం కర పత్రాలను పంపిణీ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

కాశీనాయన ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - వినుకొండ

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఏనుగు పాలెం రోడ్డులోని కాశీ నాయన ఆశ్రమంలో నియోజకవర్గంలోని వైసిపి యువ నాయకులు దావులూరి వీరాంజనేయులు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా గురువార అన్నదానం చేసినట్లు చెప్పారు. గ ఈ కార్యక్రమంలో వేముల బ్రహ్మం పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన టిడిపి, జనసేన, కాంగ్రెస్ నాయకులు

ఈపూర్‌లో దెబ్బతిన్న వరి పైరును పరిశీలిస్తున్న జివి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఈపూర్

మిచాంగ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో పంట నష్టపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రైవేటు కార్యక్రమాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో దెబ్బతిన్న వరి, మిరప పంటలను గురువారంఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టం ఏ మేరకు జరిగిందో రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో తుఫాను ప్రభావంతో వరి,మిరప మొక్కజొన్న,శనగ, పొగాకు పంటలు వేల ఎకరాల్లో దెబ్బతిన్నాయన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగటానికి మంచినీరు, తినటానికి తిండి ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం వైసిపి అన్నారు. గ్రామాల వారీగా పంట బీమా వివరాలను తెలియజేయాలని, పంటల బీమా చెల్లించకుండా రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమాతో రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు రైతులకు సాయం చేసిందో తెలియజేయాలన్నారు . పంట నష్టంలో నిబంధనలను పక్కనపెట్టి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. బాపట్ల మండలం భర్తీపూడిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన ఖండించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నమనేని వెంకయ్య,మండల పార్టీ అధ్యక్షులు టి.బాలయ్య,ఐనాల కోటేశ్వరరావు, గోపువారి పాలెం సర్పంచ్ జి.శ్రీనివాసరావు,గోపు వీరాంజనేయులు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నర్రా కిషోర్, కాటం కోటేశ్వరరావు,ఆర్ మురళి,సిహెచ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట మొత్తం నీట మునిగిపోవడం అత్యంత బాధాకరమని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మండల కేంద్రం రొంపిచర్లలో నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. రోడ్లపై కళ్లాల్లో ఉంచిన ధాన్యం వర్షంలో కొట్టుకుపోయిందని కోత దశలో ఉన్న వందలాది ఎకరాల పంట నీట మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యానవన పంటలన్నీ నేలకొరిగి రైతుల కష్టం నీటి పాలైందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టం అంచనా వేసి పరిహారం ప్రకటించాలని కోరారు. తడిచిన పంట ఆరబెట్టుకునేందుకు ప్రభుత్వం డ్రయ్యర్లు ఏర్పాటు చేయాలన్నారు. రంగు మారిన ధాన్యం, తేమతో సంబంధం లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని ప్రభు త్వాన్ని కోరారు. రొంపిచర్ల మండలం కర్లకుంటలో నష్టపోయిన మొక్కజొన్నపంట పొలాలును టిడిపి రాష్ట్ర డాక్టర్స్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, కడియాల లలిత్ సాగర్, రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు పరిశీలించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం అబ్బూరు, భట్లూరు గ్రామాల్లో సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, డాక్టర్ కోడెల శివరామ్ పర్యటించారు. ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించి సంబంధిత రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సకాలంలో నీళ్ల విడుదల చేయకపోవడం కారణంగానే రైతులకు కోతలు ఆలస్యమై తుఫాను రూపంలో ఈ పరిస్థితి నెలకొందని అన్నారు.

భట్లూరు లో పంటలను పరిశీలిస్తున్న కోడెల శివరాం

ప్రజాశక్తి-రాజుపాలెం

మండలంలోని ఆకుల గణపవరంలో దెబ్బతిన్న అరటి తోటలను మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోట నరసయ్య, పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర తుఫాను వల్ల మండలంలో చాలా పంటలు తీవ్రంగా నష్టపోయాయని, అరటి, మిరప, పత్తి, వరి, కూరగాయ తోటలు దెబ్బతిన్నాయని, వెంటనే వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపటాలని, చిన్న, సన్న కారు రైతులు, కౌలు రైతులు బాగా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు పగడాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు..

తోటలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

బలుసుపాడులో ముంపునకు గురైన పొలాలను పరిశీలిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-పెదకూరపాడు

ప్రతి, సెనగ ,కంది ,పెసర, మినుము, ఇతర పంటలకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం పెదకూరపాడు మండలంలోని బలుసుపాడు లో ముంపునకు గురైన పొలాలను పరి శీలించారు. శ్రీధర్ మాట్లాడుతూ మిరపకు ఎకరానికి లక్ష రూపాయలు ఇవ్వాలని , పంటలు ముంపు గురికాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరారు. ఈ పరిశీలనలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్, బలుసుపాడు పార్టీ నాయకులు గంటా పాపయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

జమ్మలమడక గ్రామంలో దెబ్బతిన్న పంటలను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాచర్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నేరేటి వీరస్వామి యాదవ్ మాట్లాడుతూ తుఫాను వలన తీవ్ర పంట నష్టంతో రైతులు తల్లడిల్లిపోతున్నారని, పంట నష్టంను అంచనా వేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు కోటే శ్వరరావు, గోవిందయ్య, కాశయ్య ఉన్నారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మాచర్ల రూరల్ పరిధిలోని దెబ్బతిన్న పంటలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో వేసిన వరి పంట తీవ్రంగా నష్టపోయిందని, వరి కంకులు నీటిలో మునిగి కంకులన్నీ కుళ్లిపోయే స్థితికి వచ్చినట్లు చెప్పారు. రైతులు ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.35,000 దాకా పెట్టుబడులు పెట్టి నిండా మునిగి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. వరి రైతులకు ఎకరాకు రూ.20,000 నుంచి రూ.30,000 వేలు నష్టపరిహారం, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ సొమ్మును వెంటనే రైతుల ఖాతాలలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రామచంద్రారెడ్డి వెంట పార్టీ నాయకులు వి.నాగరాజు, కె. కోటేశ్వరరావు, డి.శీను ఉన్నారు.

మాచర్ల రూరల్ పరిధిలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాచర్ల ఉద్యానవన అధికారి యన్. సురేష్ గురువారం రైతులకు వివరించారు. పొలంలో అధికంగా ఉన్న నీటిని వెంటనే బయటకి పంపించే ఏర్పాటు చేయాలని, వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలని ఎరువులు, పురుగుమందులు వాడే విధానాన్ని రైతులకు వివరించారు.

నిర్వాసితులకు అన్నదానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వరద ముంపునకు గురైన బాధితుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీ నారాయణ గురువారం ప్రారంభించారు. స్థానిక 6వ వార్డులో ముంపు బాధితులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు జానీబాబు, ఆతుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి రైతు విభాగం మండల అధ్యక్షునిగా జోజిరెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

టిడిపి రైతు విభాగం మండల అధ్య క్షునిగా తుమ్మ జోజిరెడ్డిని నియమిస్తూ జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జోజి రెడ్డి చాలాకాలంగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు తన నియామకానికి కారుకులైన జూలకంటి బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

తహశీల్దార్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి-నకరికల్లు

నకరికల్లు మండలంలో అధికార వైసిపి నాయకులు ఓటర్ లిస్టులోని ఫామ్ -7 ను ఇష్టానుసారంగా అప్లై చేస్తున్నారంటూ తహశీల్దార్ నగేష్ కు పల్నాడు జిల్లా టిడిపి లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీ బాషా వినతి పత్రం గురువారం అందజేశారు. బాలాజీ నగర్ తండాలోని 178 పోలింగ్ బూత్ లో గుండ్లపల్లి కి చెందిన , సుమారు 500 ఓట్లు కలవని, ఎన్నికల సమయంలో ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని కొత్తగా గ్రామం లో పోలింగ్ బూత్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు అనుమతి, సంతకము లేకుండా పూర్తిగా విచారణ చేయకుండా ఓట్లను తొలగించరని చెప్పారు. పోలింగ్ బూత్ మార్చే సమస్య జిల్లా ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

కృష్ణానదికి బురద నీరు వస్తోంది..

- కాచి చల్లార్చిన నీటినే తాగాలని ప్రజలకు కమిషనర్ సూచన
- తుపాను నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు
- బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు

కాంట్రాక్టర్ల గ్రీవెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

మిచౌంగ్ తుపాను అనంతరం అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వహణపై డిప్యూటీ కమిషనర్, ఎంహెచ్‌ఓ, శానిటరీ సూపర్వైజర్లతో కమిషనర్ గురువారం సమీక్షించారు. తుపాను వలన వర్షపు నీరు ప్రాంతాల్లో బెయిల్ అవుట్ చేసిన తర్వాత ప్రజారోగ్య సిబ్బంది తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. బ్లీచింగ్ చల్లడం, రోడ్ల మీద పేరుకున్న సిల్ట్ తొలగించడం, కల్వర్టుల వద్ద నిలిచిన అడ్డంకులను తొలగించడం చేయాలన్నారు. వార్డు సచివాలయాల వారీగా కార్యదర్శులు పక్కాగా పారిశుధ్య పనులు జరిగేలా చూడాలన్నారు. డివిజన్‌లో సమస్యలు లేకుండా ఇన్‌స్పెక్టర్లు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణానదికి తుపాన్ వర్షాల వలన నీరు కొంత బురదతో వస్తుందని, నగర ప్రజలు తాగునీటిని కాచి వడకట్టుకొని తాగాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ రవీంద్ర, ఎంహెచ్‌ఓ (ఎఫ్‌ఏసి) మధుసూదన్ పాల్గొన్నారు.

కార్మికురాలి కుటుంబానికి పరిహారం..

ఇంజినీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో గాంధీ పార్క్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన టి.విజయకుమారి కుటుంబానికి పరిహారాన్ని కమిషనర్ అందచేశారు. జిఎంసిలోని కమిషనర్‌లో ఛాంబర్‌లో విజయకుమారి భర్త రమణారావుకు ఎక్స్‌గ్రేషియా రూ.2 లక్షలు, మట్టి ఖర్చులు రూ.15 వేల చెక్కును అందించారు. జిఎంసి నుండి అందించాల్సిన పరిహారాలు, పిఎఫ్, త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని విభాగాధిపతుల్ని ఆదేశించారు.

బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు

కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. గురువారం కమిషనర్ ఛాంబర్‌లో కాంట్రాక్టర్ల గ్రీవెన్స్ నిర్వహించారు. గ్రీవెన్స్‌లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్దేశిత గడువులో పరిష్కారం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు తాము పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లుల ఆన్‌లైన్ చేయడం, చెల్లింపుల్లో ఎదురయ్యే సమస్యలను ప్రతి శుక్రవారం జరిగే స్పెషల్ గ్రీవెన్స్‌లో తమ దృష్టికి తీసుకురావొచ్చన్నారు. ప్రధాన డ్రెయిన్లలో జరిగిన పూడిక తీత పనులపై పలు ఫిర్యాదులు అందాయని, క్షేత్రస్థాయి పర్యటనలోనూ కొన్ని ప్రాంతాల్లో పూడికతీత పనులు సమగ్రంగా జగరకపోవడం గమనించామని, సదరు పనులకు సంబంధించి బిల్స్ చెల్లింపుకు ముందు ఎస్ఇ పరిశీలించి పంపాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులో కూడా జాప్యం లేకుండా అన్ని దశల్లో వేగంగా రికార్డయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఇని ఆదేశించారు.

కార్పొరేటర్ల నుండి అర్జీలు స్వీకరణ

కార్పొరేటర్ల నుండి అందే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై వార్డుల వారీగా నివేదిక ఇవ్వాలని విభాగాదిపతులను కమిషనర్ ఆదేశించారు. తన ఛాంబర్‌లో నగరంలోని కార్పొరేటర్లతో వార్డుల్లో అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలపై ప్రత్యేకంగా సమీక్షించారు.

విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌టిఒ

విశ్రాంత ఉద్యోగులు అసోసియేషన్‌గా ఏర్పడాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఉద్యోగులు వారి సమస్యలు తెలిపేందుకు ప్రతినెలా మొదటి సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు ఎస్‌టిఒ షేక్ మస్తాన్‌వలి తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సమావేశాన్ని ఆయన కార్యాలయంలో గురువారం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు వారి సమస్యలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలపాల్సిందిగా కోరారు. సమస్యలను పరిష్కరించుకోవడం కోసం విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విశ్రాంతి ఉద్యోగస్తులందరూ జనవరి ఫిబ్రవరిలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. బయోమెట్రిక్ ఐరిస్ కాకుంటే రాతపూర్వకంగా స్వయంగా అందించాలని కోరారు. జీవన్ ప్రయాగ్ యాప్ ద్వారా మీ-సేవలోనూ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంటెంట్ ఎస్.రాజు, షరాఫ్, జి.బాలకృష్ణ, ఎన్.ప్రజావాణి పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాల బోర్డు వద్ద చైర్ పర్సన్ తదితరులు

సంక్షేమ పథకాలతోపాటు ప్రతి వార్డులో అభివృద్ధి

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరిగాయని మున్సిపల్ చైర్పర్సన్ తాడిపోయిన రాధిక అన్నారు. స్థానిక 12వ వార్డులోని 15వ సచివాలయంలో గురువారం నిర్వహించిన సంక్షేమ బోర్డుల ప్రదర్శనను ఆమె సందర్శించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ వార్డులో దాదాపు రూ.18 కోట్ల సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ప్రతి వార్డులో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను పొందుపరచటం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కె.యశోద రమావత్, వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం.శేషాచలం, నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలన్నీ ప్రాణాంతకమే

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మత్తు పదార్థాల దుర్వినియోగంపై నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిర్మలా ఫార్మసీ కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ జి.శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తుతో జీవితం శూన్యమని, మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని చెప్పారు. మత్తు పదార్థాలు ప్రాణాంతకమని, స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే తిరస్కరించాలని సూచించారు. ధూమపానం, మద్యంపానం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కంగిపోతారని, కేన్సర్ వంటి అనారోగ్యంతోపాటు తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటారని హెచ్చరించారు. మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారని, అది నేరాలకు పురిగొల్పుతోందని వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కో-ఆర్డినేటర్ బి,రమేష్ మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని అన్నారు. ఇందుకోసం నవజీవన్ బాల భవన్ సంస్థ నూజివీడు మండలం పొలసనపల్లిలో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. సమస్య ఉన్నవారు ఫోన్ నంబర్ 9490492020 ద్వారా సంప్రదించి ఉచితంగా చికిత్స పొందొచ్చన్నారు. నిర్మలా ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి మాట్లాడారు. కళాశాల సెక్రటరీ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ రేఖా నరేష్‌బాబు, సమన్వయకర్త ఆర్.నరసింహా నాయక్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ నిహారిక, కుమార్ మణికంఠ, వర్ష, జయవర్ధిని పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

సిఎం జగన్‌పై టిఎన్‌ఎస్‌ఎఫ్ ఫిర్యాదు

ప్రజాశక్తి తెనాలి రూరల్ : ఇచ్చిన హామీలను విస్మరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందున్నారని గుంటూరు జిల్లా తెలుగునాడు విద్యార్థి సంఘం (టిఎన్‌ఎస్‌ఎఫ్) ఉపాధ్యక్షులు వులస పూర్ణ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి హామీల విస్మరణపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. వైసిపి అధికారంలోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా అమ్మఒడి పథకంక్రింద 82 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేలు ఇస్తానని హామీ ఇచ్చారని, కేవలం 40 లక్షల మందికే పరిమితం చేయడంతోపాటు రూ.13 వేలే తల్లుల ఖాతాల్లో జమ చేశారని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం రూ.15 లక్షలు ఇస్తానన్న జగన్ హామీ 4 విడతలవారీగా ఒక్కో విద్యార్థికి రూ.9 వేలకు మించి జమ చేయలేదన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ రద్దుచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారని విమర్శించారు. పాఠశాలలకు చెందాల్సిన విద్యాధనాన్ని నాడు-నేడు పేరుతో వృథా చేశారన్నారు. బూట్లు, బెల్టు, స్కూలు యూనిఫాం రూపంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు బూటక హామీలుగా గుర్తించి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇ.దేవ, ఎం.శివ, నాగరాజు, సాయికృష్ణ, శాంతి సాయి, టిడిపి నాయకులు పి.రమ్య, ఎం.విజయ్, దుర్గా పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : తుపాను నేపథ్యంలో వెనిగండ్ల బుడగ జంగాల కాలనీలో 30 కుటుంబాలకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) విద్యా ఫౌండేషన్ సహాయంతో నిత్యావసరాలను గురువారం అందించారు. కందిపప్పు, గోధుమ, బొంబాయి రవ్వ, శనగలు, చింతపండు, ఆయిల్ ప్యాకెట్, రాగి పిండి పంపిణీ చేశారు.

కెఎల్‌యులో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభిస్తున్న ప్రోచాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యుత్ నిల్వ చేయడంలో భౌతిక శాస్త్ర సహకారం ఎంతో అవసరమని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు అన్నారు. వర్శిటీలోని భౌతిక శాస్త్ర విభాగం అధ్వర్యంలో ప్రారంభమైన 4వ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్థిరమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ, పరిరక్షణ, సాంకేతిక పురోగతిని సాధించడానికి అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నట్లు చెప్పారు. తమ వర్శిటీలో ఇప్పటికే దీనిపైన పలు రకాల పరిశోధనలు జరిగాయన్నారు. పర్యావరణ, సామాజిక-ఆర్థిక సుస్థిరతపై దృష్టి సారిస్తూ పెరుగుతున్న ఇంధన డిమాండ్లను తీర్చడానికి వినూత్న పదార్థాల అవసరం గురించి వివరించారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎస్.షణ్ముగన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు విద్యుత్ కొరత అనేది లేకుండా చేయాలంటే ఇప్పటి నుండే స్థిరమైన విద్యుత్ వనరులను ఏర్పాటు దిశగా పరిశోధనలు జరగాలని అన్నారు. బొగ్గు ఆధారిత విద్యుత్ కాకుండా స్థిరంగా విద్యుత్‌ను అందించడంతో పాటు విద్యుత్‌ను స్థిరంగా నిల్వ చేయగల వనరులను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. సస్టైనబుల్ ఎనర్జీ అప్లికేషన్స్ కోసం అడ్వాన్స్‌డ్ ఫంక్షనల్ మెటీరియల్స్ పైన విస్తృత స్థాయిలో చర్చించడంతో పాటు సస్టైనబుల్ ఎనర్జీలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం 4వ అంతర్జాతీయ సదస్సును కెఎల్‌యులో ప్రారంభోత్సవం చేసినట్లు వివరించారు. పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 24 మంది రిసోర్స్ పర్సన్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, ఎం.హెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, పరిశోధన, అభివృద్ధి డీన్ డాక్టర్ బి.జయకుమార్ సింగ్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.సుబ్రహ్మణ్యం, ఎఫ్ఇడి కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ శివగంగా ప్రసాద్, సెంటర్ ఫర్ సోలార్ ఎనర్జీ హైదరాబాద్ ప్రొఫెసర్ ఈశ్వరమూర్తి రామసామి, భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.స్వప్న పాల్గొన్నారు.

మోడల్ పేపర్లు విడుదల చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ టెన్త్ మోడల్ పేపర్లు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

యుటిఎఫ్ ప్రచురించిన పదో తరగతి కామన్ పరీక్షల మోడల్ పేపర్లను విద్యార్థులు వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గురువారం బ్రాడీపే టలోని యుటిఎఫ్ కార్యాలయంలో కెఎస్ లక్ష్మణరావు మోడల్ పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగప డుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం చాలా తక్కువ ధరకే ఈ పుస్తకాన్ని యుటిఎఫ్ అందించటం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు చెప్పారు. మార్చిలో జరిగే పరీక్షా పత్రాల మాదిరిగానే ఈ మోడల్ పేపర్లు ఉంటాయన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకూ బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ ఆఫీసులో పుస్తకాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్.శివపార్వతి, కోశాధికారి ఎండి.దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, కేదార్నాథ్, ఆడిట్ కమిటీ సభ్యులు కోటిరెడ్డి, ప్రభుజీ, ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయకులు టి.వినోద, అంకమ్మరావు, యశోధర పాల్గొన్నారు.

ఎకరం పంట కూడా చేతికి రాదు

- నియోజవకర్గంలో 33 వేల ఎకరాల్లో పంట నష్టం
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత
- దెబ్బతిన్న పొలాల్లో కలెక్టర్‌తో కలిసి పరిశీలన

దెబ్బతిన్న మిరప పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుచరిత, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే సుచరిత, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి గురువారం పరిశీలించారు, ప్రతిపాడు నియోజకవర్గంలోని పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు మండలాల్లో దెబ్బతిన్న మిర్చి, పొగాకు, శనగ, వరి పంటలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 33 వేల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఒక ఎకరం పంట కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు., రైతు భరోసా కేంద్రాల ద్వారా త్వరగా పంట నష్టాన్ని అంచనా వేయిస్తామన్నారు. 80 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలను అందజేస్తామని చెప్పారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని నిబంధనలేమీ లేకుండా కొనుగోలు చేయాలని సిఎం ఆదేశించారని, వరదల వల్ల ఇల్లు దెబ్బతిని, శిబిరాల్లో ఉన్న కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నూనె, పప్పులు, రూ.2500 నగదు అందచేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా కలెక్టర్‌కు నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ తుపాను వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, మిర్చి, పొగాకు రైతులు రూ.50-70 వేల వరకు, శనగ, వరి రైతులు రూ.30-50 వేల వరకు నష్టపోయారని చెప్పారు. నష్ట అంచనాలను వెంటనే పూర్తిచేసి బాధిత రైతులందరికీ పరిహారం ఇవ్వాలని కోరారు.

అన్నం సరిగా పెట్టకుండా అరుపులు

- గిరిజన బాలిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల ఆవేదన
- సిబ్బంది వీడియో వైరల్‌తో జడ్జి, ప్రత్యేకాధికారి పరిశీలన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

విద్యార్థినులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఆంజనేయులు

పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల) వసతిగృహాన్ని పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి మురళీ గంగాధర్‌రావు, మండల ప్రత్యేకాధికారి, ఆంజనేయులు గురువారం పరిశీలించారు. విద్యార్థినులకు సరిగా భోజనం పెట్టడం లేదనే వీడియో వైరలైన నేపథ్యంలో వారు సందర్శనకు వచ్చారు. ఈ నెల 5వ తేదీ ఉదయం మెనూ ప్రకారం ఇడ్లీ, చెట్నీ, ఉడికించిన గుడ్డు పెట్టాల్సి ఉండగా విద్యుత్ సరఫరా లేని నేపథ్యంలో అన్నం, సాంబారు, గుడ్డు పెట్టారు. అయితే హాస్టల్లో మొత్తం 172 మంది ఉండగా 124 మందికి సరిపడా మాత్రమే పెట్టారు. మిగతా 48 మందికి సాంబారు లేకుండా లేకపోవడంతో వారు అడిగినందుకు వంట మనిషి, ఎఎన్ఎం... 'తింటే తినండి, లేకపోతే చెత్తకుప్పలో పడవేయండి' అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది చూపిన విద్యార్థినుల తల్లిదండ్రులు కంగారుగా హాస్టల్ వద్దకు వచ్చారు. కొంత మంది ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రిన్సిపాల్, ఇన్‌ఛార్జి వార్డెన్‌ను విలేకర్లు ప్రశ్నించగా తాము సక్రమంగానే సరుకులు ఇస్తున్నామని, వంట మనిషి సరుకులను దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. వంట మనిషిని ప్రశ్నించగా ప్రిన్సిపల్ సరిగా సరుకులిస్తే తామెందుకు పెట్టమని అన్నారు. విద్యార్థినులతో మాట్లాడగా వారంలో రెండు మూడు రోజులు ఇలానే జరుగుతోందని, అడిగితే తమపై సిబ్బంది కోప్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హాస్టల్‌ను జడ్జి, ప్రత్యేకాధికారి గురువారం పరిశీలించారు. ప్రిన్సిపల్, విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. అనంతరం ప్రత్యేకాధికారి మాట్లా డుతూ పిల్లలు చెప్పిన విషయాలకు, టీచర్లు చెప్పే విషయాలకు, ప్రిన్సిపల్, వంట మనిషి చెప్పే విషయాలకు పొంతన లేకుండా ఉంద న్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేయగా తప్పు జరిగినట్లు తమ దృష్టికొచ్చిందని, నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు.

రోబోటిక్ అసిస్టెడ్ శస్త్రచికిత్సల్లో మేటి మణిపాల్

ప్రజాశక్తి-తాడేపల్లి

రోబోటిక్ అసిస్టెడ్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయడంలో మణిపాల్ అగ్రగామిగా నిలిచిందని మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ, బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ సురేంద్ర జాస్తి, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వి.ధర్మేంద్ర కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మణిపాల్ ఆసుపత్రిలో రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలను చేయడం ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు వంద సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సర్జరీల సంఖ్య గణనీయంగా పెరగడం మణిపాల్ ఆసుపత్రి గర్వించదగిన విషయమని, విజయవంతమైన శస్త్రచికిత్సలతో మణిపాల్ ఆసుపత్రి అత్యాధునిక నాల్గో జెన్‌డావిన్సీ ఎక్స్ రోబోటెక్ అసిస్టెట్ శస్త్రచికిత్స యూనిట్‌ను ప్రారంభించామని తెలిపారు. దీనివల్ల వైద్య సాంకేతికతలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. హెల్త్ కేర్ రోబోటిక్ అసిస్టెడ్ ప్రొసీజర్లను కూడా విస్తరించామని, ఏడు స్పెషాలిటీల్లో వీటిని కొత్తగా ప్రవేశపెట్టామని వివరించారు. రోబోటిక్ సర్జరీలు గ్యాస్ట్రో ఇంటెస్టినల్, ఆంకోలాజికల్,

యురాలజీ, న్యూరాలజీ, గైనకాలజీ, బేరియాట్రిక్ సర్జరీ ప్రొసిజర్లలో గరిష్ఠంగా ఉపయోగపడుతుందని, రోబోటిక్ సహాయంతో శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్న యంత్రం వెనుక ఉన్న డాక్టర్లు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. తక్కువ నొప్పితో మెరుగైన ఫలితాలను సర్జరీలు అందిస్తున్నాయని, రోగులు వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు.

ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానల్ సభ్యురాలిగా డాక్టర్ విజయ

ప్రజాశక్తి-గుంటూరు

హాంగ్‌కాంగ్‌లో నవంబర్ 30న జరిగిన ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానెల్ (ఎఎస్‌ఎపి) 51వ సమావేశంలో గుంటూరు లలితా హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్ట్, ఎపి న్యూరోసైంటిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ ఎఎస్‌ఎపి సభ్యురాలిగా సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ త్సాంగ్‌చాయ్‌లీ ద్వారా ఎంపికయ్యారు. ఆసియన్ స్ట్రోక్ అడ్వైజరీ ప్యానెల్ 1996లో స్థాపించబడిందని, పక్షవాత నిర్ధారణ, చికిత్స, నివారణలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, పక్షవాతంపై అవగాహన పెంచడానికి స్థాపించబడిందని అన్నారు. ప్రతి దేశం నుండి ఇద్దరు క్రియాశీల సభ్యులు ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా ఎంపిక చేయబడతారన్నారు. భారతదేశం నుండి పక్షవాత కీ ఒపీనియన్ లీడర్‌గా తాను ఆహ్వానించబడినట్లు చెప్పారు. ఆసియాలో పక్షవాత భారాన్ని తగ్గించేందుకు ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానెల్ పని చేస్తుందని డాక్టర్ విజయ తెలిపారు. అనంతరం డాక్టర్ విజయ హాంకాంగ్‌లో డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 3 వరకు జరిగిన ఆసియా పసిఫిక్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. హాంకాంగ్, సింగపూర్, తైవాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, భూటాన్, చైనా, మయన్మార్, శ్రీలంక నుండి వచ్చిన స్ట్రోక్ లీడర్లతో చర్చించారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు రూరల్ మండల పరిధిలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన కిట్లను సచివాలయాలకు గురువారం పంపిణీ చేశారు. గుంటూరు మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి తుమ్మల సుబ్బారావు, ఎంపిపి ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఎల్.వజ్రశ్రీ ద్వారా కిట్లను సంబంధిత సచివాలయ సెక్రెటరీలకు అందచేశారు. 15 నుండి నిర్వహిస్తున్న క్రీడలకు మండల పరిధిలో 8 సచివాలయాలకు క్రికెట్ కిట్లు పురుషులకు 18, మహిళలకు 9, బాడ్మింటన్, వాలీ బాల్, టెన్నికాయిట్ కిట్లు అందచేస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ వజ్రశ్రీ వివరించారు. ఎంపిడిఒ ఎస్.ఆదినారాయణ, విస్తరణాధికారి కె.శ్రీనివా సరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కిట్లు అందచేస్తున్న జెడ్పీటీసీ, ఎంపిపి తదితరులు

మెడికల్ షాపులలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మెడికల్ షాపుల్లో బిల్లులు లేకుండా, ఫార్మాసిస్ట్ లేకుండా నాణ్యత లేని నాసిరకం మందులు అమ్ముతున్నారనే సమాచారంతో విజిలెన్సు అధికారులు గురువారం పలు దుకాణాల్లో తనిఖీలు చేశారు. జిల్లా విజిలెన్సు ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వరరావు పర్యవేక్షణలోస్థానిక డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి రెండు బృందాలుగా నరసరావుపేటలోని వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. మల్లమ్మ సెంటర్‌లోని గోపాలకృష్ణ మెడికల్స్, వెంకట కృష్ణ మెడికల్స్, వెంకట మురళి మెడికల్ స్టోర్ తనిఖీలు చేయగా పలు లోపాలను గుర్తించారు. మూడు షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్లు లేకుండా మందులు అమ్ముతున్నట్లు గుర్తించారు. అమ్మకపు బిల్లులు లేకుండా మందులు విక్రయిస్తున్నారని తెలుసుకున్నారు. షెడ్యూలు రిజిస్టర్‌లు నిర్వహించడంలేదు. గోపాలకృష్ణ, వెంకటకృష్ణ మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు లేకుండా మందులు విక్రయిస్తున్నారని అధికారులు గుర్తించారు. మూడు షాపులనుండి శాంపిల్స్ సేకరించి డ్రగ్ కంట్రోల్ లాబొరేటరీకి పంపినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్ ఇన్‌స్పెక్టర్లు ఎ.శ్రీహరిరావు, ఎస్.శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శివనారాయణ స్థానిక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డి.సునీత పాల్గొన్నారు.